పడకేసిన ప్రత్యేక పాలన

- అధ్వానంగా అంతర్గత రహదారులు
- గ్రామాల్లో లోపించిన పారిశుధ్యం
- పట్టించుకోని అధికారులు

కోడేరు, నవంబర్ 3 : ఈ ఏడాది జనవరి నెలా ఖరుకు సర్పంచుల పదవీకాలం గడువు ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారుల పాలన కొన సాగిస్తున్నది. ప్రత్యేక అధికారుల పాలన పల్లెల్లో పారిశుధ్యం పూర్తిగా పడకేసింది. కోడేరు మండలంలో 22గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. ఒక్కో అధికారికి రెండు, మూడు గ్రామ పంచాయతీల బాధ్యతలను అప్పగించారు. వారికి రెండు గ్రామాల్లో బాధ్యతలు ఇవ్వడం వల్ల పనిభారంతో చుట్టపు చూపుగా పల్లెల్లో పర్యటిస్తుండటతో పారిశుధ్యం లోపించిందని వివిధ గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం కార్మికుల సంఖ్య తక్కువగా ఉండడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీంతో చెత్త నేరణ రోడ్లను శుభ్రం చేయడం వంటి పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. దీని తోడు ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాల్లో రోడ్లు మురికి కూపాలుగా మారిపోయాయి. వాటిని శుభ్రం చేసే పరిస్థితి లేకుండా పోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో రెండు, మూడు రోజులకు ఒక సారి చెత్త ట్రాక్టర్లను తిప్పడం వల్ల పల్లెల్లో రోడ్లపై చెత్త చెదారం పేరుకుపోయి అంటు రోగాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయని వారు అంటున్నారు. పారిశుధ్యంపై అదికారులు పర్యవేక్షణ కొరవడటంతో పల్లెలు అపరిశుభ్రతకు నిలయంగా మారినట్లు ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ప్రత్యేక అధికారులు తమకు కేటాయించి గ్రామాలను సందర్శించడానికి రెండు, మూడు గ్రామాలను రోజు వారిగా పర్యవేక్షించడానికి సాధ్యం కాక పోవడం కనీసం వారానికి ఒక్కసారైనా ఆయా గ్రామాల్లో పర్యటించలేక పోతున్నారని దీనికి తోడు వీరికి సొంత శాఖల విధులు ఉండడంతో జిల్లా ఉన్నతాధికారులతో సమీక్షలు సమావేశాలకు హాజరు కావాల్సి ఉండటంతో వారి పని భారం వల్ల గ్రామాల ముఖాలను చూడడం లేదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలను పర్యటించి పారిశుధ్య పనులను చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో శ్రావణ్‌కుమార్‌ను వివరణ కోరగా పారిశుధ్యం పనులు వెంటనే చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ప్రతిరోజూ పారిశుధ్యం పనులు చేయాలని చెబుతున్నామని నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై జిల్లా అధికారులకు నివేదిస్తామన్నారు.

కోడేరు బీసీ కాలనీలోఇండ్ల మధ్యన నిల్వ ఉన్న మురుగునీరు

రాజాపూర్‌లో అంతర్గత రహదారిపై బురదమయంగా ఉన్న దృశ్యం

కోడేరులో సీసీరోడ్డుపై మురుగు ఉన్న దృశ్యం

మురుగునీటిని పట్టించుకోవడం లేదు

మండల కేంద్రంలో చాలా చోట్ల మురు గునీరు నిల్వ ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. వారం రోజులుగా కురుస్తున్న ముసురు వర్షాలకు నీళ్లు మళ్లు కొని ఈగలు దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. దీంతో ప్రజలు అంటురోగాల బారిన పడుతున్నారు. మురుగు కాలువలు సీసీరోడ్లపై మరుగు పేరుకొని ఉండటం తో కాలినడకన వెళ్లే వారు జారి కిందప డతున్నారు. మురుగు నీటిని ఎప్పటికప్పుడు నిల్వ ఉండకుండా చూడాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లుగా ఉంటున్నారు. వెంటనే గ్రామంలో ఉన్న మురు గునీటిని తొలగించాలి.

- వెంకటస్వామి, కోడేరు

అంటు రోగాలు రాకుండా చర్యలు తీసుకోవాలి

ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు మురు గుకాల్వల్లో చెత్తా చెదారం పేరుపోయింది. వాటిని వెంటనే తొలగించాలి. సీసీ రోడ్లపై మురుగు పేరుకు పోయింది. వాటిని తీయనందున ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎస్సీ కాలనీలో మురుగు కాల్వలు సక్రమంగా లేక పోవడంతో వర్షం నీళ్లు ఇండ్లలోకి వస్తున్నాయి. దీంతో ప్రజలు అంటురోగాల బారిన పడుతున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకొని వాటిని నివారించే విధంగా చూడాలి.

- బద్దుల శేఖర్‌యాదవ్ కోడేరు

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీఎమ్మెల్యే గువ్వల

మాజీసర్పంచ్ శేషయ్యను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

లింగాల, నవంబర్ 3 : మండలంలోని క్యాంపురాయవరం గ్రామానికి చెందిన మాజీసర్పంచ్ శేషయ్య భార్య చిట్టెమ్మ పదిరోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు ఆదివారం దశదినకర్మలో పాల్గొని కుటుంబ సభ్యులు పరామర్శించి ఓదార్చారు. అనంతరం చిట్టెమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట సింగిల్‌విండో చైర్మన్ హన్మంతు గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కేటీ తిరుపతయ్య, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

పారదర్శకత పెంపొందించేలా ఆర్టీఐ పని చేయాలి

- ఆర్టీఐ రక్షణచట్టం రాష్ట్ర అధ్యక్షుడు గద్దె శ్యాంప్రసాద్

రాష్ట్ర మహాసభలో మాట్లాడుతున్న గద్దె శ్యాంప్రసాద్

కల్వకుర్తి రూరల్, నవంబర్ 3 : సమాజ శ్రేయస్సే లక్ష్యంగా.. అవినీతి రహిత సమాజాన్ని నిర్మించేలా పారదర్శకత పెంపొందించుకునే విధంగా ఆర్టీఐ రక్షణ చట్టం కార్యకర్తలు పని చేయాలని ఆర్టీఐ రక్షణ చట్టం రాష్ట్ర అధ్యక్షుడు గద్దె శ్యాంప్రసాద్ కోరారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని గ్రీన్ పార్క్ కాలనీలోని ఎన్‌వీ కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ప్రశాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్టీఐ రక్షణ చట్టం నాల్గవ రాష్ట్ర మహాసభలకు రాష్ట్ర నాయకులు పలువురు హాజరై మాట్లాడారు. అవినీతి లేని డెన్మార్క్ దేశాన్ని ఆదర్శంగా తీసుకుని భారత దేశాన్ని అవినీతిరహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి ఆర్టీఐ కార్యకర్తలు వారధిగా పని చేయాలన్నారు. సమాచార హక్కుచట్టం 2005 విధి విధానాలను ప్రజలలోకి తీసుకు వెళ్ళాలని, చట్టాలపైన ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలు ప్రజలకు అందేవిధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈసం దర్భంగా పలు అంశాల పైన ఆర్టీఐ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందమల్ల కృష్ణాకర్, హాజమ్మ, వెంకటేశ్వర్లు, బాబా, సాత్వికరెడ్డి, శేఖర్, కిరణ్‌కుమార్, కమలాకర్, నర్సింహులు, కరుణాకర్, విద్యాసాగర్, రత్నాకర్‌తో పాటు పలువురు ఉన్నారు.

దుర్గాభవానీ మండపం నిర్మాణానికి భూమిపూజ

మండపం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న గిరిజనులు

బిజినేపల్లి, నవంబర్ 3 : మండలంలోని కల్వకుంట తండా శివారులో తుల్జాభవానీ అమ్మవారి ఆలయం వద్ద మండపం నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేశారు. గిరిజనుల ఆరాధ్యదైవమైన తుల్జాభవానీ అమ్మవారి ఎన్నో ఏండ్లుగా ఇక్కడ కొలువుదీరి ఉన్నారు. కాగా ఇటీవల నూతన ఆలయ నిర్మాణం చేపట్టారు. ఇదిలా పూర్తిగా మండపం నిర్మాణం కోసం పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో మాన్యానాయక్, గిరిజనులు, తండా వాసులు ఉన్నారు.

ప్రమాదకరంగా గుంత

సిల్వర్‌జూబ్లీ క్లబ్ ఎదుట రహదారిపై ఏర్పడిన గుంత

కల్వకుర్తి రూరల్, నవంబర్ 3 : కల్వకుర్తి పట్టణంలోని సిల్వర్‌జూబ్లి క్లబ్ ఎదుట ప్రధాన రహదారిపై ఏర్పడిన ప్రమాదకరం గా మారింది. రహదారిపై డివైడర్ కు సమీపంగా ఏర్పడిన గుంత వాహనదారులకు ఇబ్బంది కరంగా మారింది. గుంత కనిపించకపోవడంతో రాళ్లను నింపి ఎర్ర జెండాను పెట్టినప్పటికీ అది కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు గుంతను మూసివేయించాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

6న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

నాగర్‌కర్నూల్, నవంబర్ 3 : ఈనెల 6న జిల్లా వైద్యారోగ్య శాఖ, జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ అసిస్టెంట్ బాలాజీ ఆదివారం ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలో 102 రూమ్‌నంబర్ గదిలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక కంటి పరీక్షలు, సాధారణ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లను మహబూబ్‌నగర్‌లోని ఏనుగొండ లయన్ రాంరెడ్డి కంటి దవాఖానలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

నేడు పత్తికొనుగోలు కేంద్రం ప్రారంభం

వంగూరు, నవంబర్ 3 : మండలంలోని కొండారెడ్డిపల్లి శివారులోని లక్ష్మీవెంకటేశ్వర కాటన్ స్పిన్నింగ్ మిల్లులో నేడు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు లాలూ యాదవ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరవుతారన్నారు.

SHRIRAM Finance వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	TS31-3785	JOHN DEERE 5310 HARVESTER	2016
2	TS07UH-2039	MAHINDRA SUPRO MAXI TRUCK-14	2018

పై వాహనాలు తేది : 05-11-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
హౌస్ నెం.20-15/4/A/1, 1వ అంతస్తు, శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కాంప్లెక్స్, LIC ఆఫీస్ ప్రక్కన, నాగర్‌కర్నూల్ రోడ్, అచ్చంపేట -509375. నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం. సెల్: 98483 21685

అమ్రాబాద్ అమరేశ్వర ఆలయంలో దర్శించుకుంటున్న భక్తులు

ఆలయాల్లో కార్తీకశోభ

అదేవిధంగా మన్ననూర్‌లింగమయ్య అలయంలో ప్రజలు కార్తీక దీపాలను వెలిగిస్తున్నారు. పదర మండలంలోని మద్దిమడుగు పబ్బతి అంజన్న స్వామి ఆలయంలో హనుమాన్ మాల ధారణ స్వాములు, సాధారణ భక్తులు స్వామిని దర్శించుకొని కార్తీక దీపాలను వెలిగించి మొక్కులను చెల్లించుకుంటున్నారు. శ్రీశైలం వెళ్ళే భక్తులు, యాత్రికులు, ప్రజలు పాతాళగంగాలో పుణ్య స్నానాలు ఆచరించి నదికి పసుపు, కుంకుమలు సమర్పించి దీపాలను నదికి సమర్పిస్తున్నారు. కాగా శివాలయాల్లో సోమవారం నుంచి వివిధ కార్తీకశోభ సంతరించుకున్నది.

అమ్రాబాద్ నవంబర్ 3 : కార్తీకమాసం ప్రారంభం కావడంతో అమ్రాబాద్ పదర ఉమ్మడి మండలాల్లోని అమ్రాబాద్, మన్ననూర్ అంతర్గంగా, మల్లెలతీర్థం, మద్దిమడుగు తదితర గ్రామాల్లోని శివుని ఆలయాల్లో కార్తీక శోభ సంతరించుకుంది. అమ్రాబాద్‌లో అమరేశ్వరాలయంలో భక్తులు తెల్లవారు జామున కార్తీక దీపాలు వెలిగించడం శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంకాలం సంధ్యాసమయంలో ఆకాశదీపాన్ని పండితులు వెలిగిస్తున్నారు.

మద్దిమడుగులో అంజన్నను దర్శించుకుంటున్న భక్తులు

ఆలయ పునఃప్రతిష్ఠకు ఆహ్వానపత్రికల పంపిణీ

ఆహ్వాన పత్రికలను పంపిణీ చేస్తున్న నాయకులు

వంగూరు, నవంబర్ 3 : మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో నిర్మించిన అభయాంజనేయ స్వామి, కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ పునఃప్రతిష్ఠ మహా కుంభాభిషేక మహోత్సవ ఆహ్వాన పత్రికలను ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటీ నాయకులు కృష్ణారెడ్డి, వేమారెడ్డి, కృష్ణారెడ్డి పంపిణీ చేశారు. మండలంలోని ఉమ్మాపూర్‌లో పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 6నుంచి 8 వరకు విగ్రహ పునఃప్రతిష్ఠ సందర్భంగా వివిధ రకాల పూజలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల8న సీఎం రేవంత్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేస్తారన్నారు. ప్రజలు పెద్దఎత్తున హాజరై స్వామి వారి అనుగ్రహం పొందాలని వారు కోరారు. కార్యక్రమంలో చందూ, కృష్ణయ్య, బంగారయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

శివ కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

వెల్దండ, నవంబర్ 3 : మండలంలోని చెదురుపల్లిలో కొమ్మగోని శివ, పోచమ్మగడ్డతండాలో పవన్‌కుమార్ నాయక్ ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను ఆదివారం వెల్దండ సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ పరామర్శించి శివ కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా వెల్దండకు చెందిన లింగయ్య , జంగయ్య ఆదివారం మృతిచెందగా బాధిత కుటుంబాలను సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్ పరామర్శించి రూ.5వేల చొప్పున ఇరు కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, మాజీసర్పంచ్ సాయికుమార్, రషీద్, పుల్లయ్య ఉన్నారు.

చౌదర్‌పల్లిలో 12 మేకలు చోరీ

వెల్దండ, నవంబర్ 3 : మేకలపాకలో కట్టేసి ఉంచిన 12 మేకలు చోరీ జరిగిన ఘటన మండలంలోని చౌదర్‌పల్లిలో చోటుచేసుకున్నది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌదర్‌పల్లిలో బండ రాములు అనే రైతు తనకు ఉన్న 16 మేకలను తన ఇంటి ఎదుట మేకల పాకాలో ఉంచగా ఆదివారం తెల్లవారు జామున లేచి చూసేసరికి 12 మేకలు కన్పించడం లేదు. దీంతో చుట్టుప్రక్కన ఎక్కడ చూసినా కనిపించకపోవడంతో లబోదిబో మన్నారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మైసమ్మకు ప్రత్యేక పూజలు

నాయినోనిపల్లి మైసమ్మ వద్ద జనసందోహం

పెద్దకొత్తపల్లి, నవంబర్ 3: మండలంలోని నాయినోనిపల్లిలో ఆదివారం మైసమ్మ తల్లికి ప్రత్యేకపూజ కార్యక్రమాలు జరిగాయి. దీపావళి పండుగ తర్వాత వెంట వెంటనే సెలవులు రావడంతో ఆదివారం భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. పెద్దకొత్తపల్లి మండల పరిసర ప్రాంతాల నుంచే కాక రాయలసీమ ప్రాంతం నుంచి భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఆలయ కమిటీ ప్రత్యేక చర్యలు చేపట్టింది.

ప్రారంభానికి నోచుకోని నల్లవాగు బ్రిడ్జి

అవస్థల్లో వాహనచోదకులు

నల్లవాగు వద్ద నిర్మించిన బ్రిడ్జి

బిజినేపల్లి, నవంబర్ 3 : మండలంలోని లింగసానిపల్లి గేటుస మీపంలో ఉన్న నల్లవాగు బ్రిడ్జి పనులు పూర్తై నెలలు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోవడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నూతన బ్రిడ్జిని మంజూరు చేసి పనులు నిర్వహించారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం పనులు పూర్తయినా బ్రిడ్జిని ప్రారంభం చేయడం లేదు. బ్రిడ్జి వద్ద రెండుపక్కల కేవలం మట్టిని పోసి బ్రిడ్జిని ప్రారంభించాల్సి ఉంది. కానీ అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం ఉన్న పాతబ్రిడ్జి ప్రమాదభరితంగా తయారై పెద్ద వాహనాలు, ఒకేసారి ఎక్కువ మొత్తంలో వాహనాలు వచ్చినప్పుడు ట్రాఫిక్‌ఇబ్బందులు ఎదురవడంతో పాటుశిథిలావస్థలో ఉన్న బ్రిడ్జికి ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు స్పందించి బ్రిడ్జిని విని యోగంలోకి తీసుకురావాలని వాహన చోదకులు కోరుతున్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలి

కొల్లాపూర్, నవంబర్ 3 : కొల్లాపూర్ మార్కెట్‌యార్డుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొల్లాపూర్ మార్కెట్ యార్డును పరిశీలించినట్లు తెలిపారు. మార్కెట్ యార్డుకు వచ్చిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయక పోవడంతో అకాల వర్షాలతో రైతులు నష్టపోతున్నట్లు తెలిపారు. మార్కెట్‌యార్డులో ప్రతిగింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే కొనుగోలు ప్రారంభించకపోతే రైతుల పక్షాన భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. సమావేశంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

మురుగునీటిలో గేట్‌వాల్వ్

మిషన్‌భగీరథ పైప్‌లైన్ వద్ద ఉన్న మురుగునీరు

తాడూరు, నవంబర్ 3 : మండలంలోని మేడిపూర్ గ్రామంలో పెట్రోల్‌బంకు సమీపంలోని కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారి పక్కన మిషన్‌భగీరథ గేటు వాల్ పక్కన మురు గునీరు నిల్వ ఉందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ పైపులైన్ తాగునీరు లీకేజీ కావడంతో మురుగు నీరంతా నిల్వగా ఉందన్నారు. దీంతో దుర్వాసన రావడంతో చుట్టుపక్కల ఉన్న ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు లీకేజీ కాకుండా వర్షపునీరు, మురు గునీరు ప్రవహించడంతో మిషన్‌భగీరథ గేటువాల్వ్ దగ్గర గుంతలుగా మారి దుర్వాసన వెదజల్లుతుంది. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకుని వెంటనే మిషన్ భగీరథ గేటు వాల్ వద్ద నిల్వ ఉన్న మురుగును తొలగించి స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గౌడ ఉద్యోగులకు సన్మానం

గౌడ ఉద్యోగులను సన్మానించిన దృశ్యం

నాగర్‌కర్నూల్, నవంబర్ 3: నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇటీవల నూతనంగా ప్రభుత్వ ఉద్యోగులుగా నియమితులైన గౌడ కులస్తులకు ఆదివారం గౌడ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లాలో 19 మంది గౌడ కులస్తులు ఉద్యోగం పొందడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా గోపా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సత్తూరు వెంకటస్వామిగౌడ్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి సమాజంలో సేవా చేయటకు మంచి అవకాశం అన్నారు. కార్యక్రమంలో గోపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సాయన్నగౌడ్, రాష్ట్ర సభ్యులు మధుసూదన్‌గౌడ్, ముద్దగౌని రామ్మోహన్, జిల్లా గోపా అధ్యక్షుడు సంజీవ గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పనా భాస్కర్‌గౌడ్, కార్వయర్గ సభ్యులు శివయ్య గౌడ్, వేణుగోపాల్‌గౌడ్, ప్రగతి గౌడ్, రాజుగౌడ్,కిశోర్‌గౌడ్, కృష్ణయ్య గౌడ్, రాజన్‌గౌడ్, సుజాతగౌడ్, మల్లయ్యగౌడ్, ప్రతాప్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రమేశ్‌గౌడ్, జ్యోతిగౌడ్, యశోద, చైతన్య, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.